RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 145 పేజీలు - 08 వెల - 02/- శుక్రవారం 18 ఏప్రిల్ 2025



- వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
- ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
- సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

## జపాన్ పర్యటనలో తొలిరోజే
# కీలక ఒప్పందం

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్17:** సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు

వివరాలు 2లో

## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై
# కొనసాగిన విచారణ

- చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి
- పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం




**అక్షరవేదం/అమరావతి, ఏప్రిల్ 17:** పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనా యి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాది స్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాస నాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,

వివరాలు 2లో

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

- 21,22 తేదీల్లో ఖరారైనట్లు వెల్లడి



**అక్షరవేదం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు

వివరాలు 2లో

## మోడీ పర్యటన..
# ఏర్పాట్లలో ప్రభుత్వం

- మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని



**అక్షరవేదం/అమరావతి, ఏప్రిల్ 17:** రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు- చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.




# తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

**పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్**

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్17:** తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక ప్రక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు

వివరాలు 2లో

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన
# ఖర్మ మాకు లేదు

- ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధం ఉన్నారు
- సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్17:** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీ-ఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు.

వివరాలు 2లో



# గాంధీలది త్యాగాల కుటుంబం

- వారిపై ఛార్జిషీట్ దుర్మార్గం
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్17:** దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా

వివరాలు 2లో

## ఎమ్మెల్యేలకు కేటాయించిన
# భూములు స్వాధీనం

- పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్ నిర్మిస్తాం
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్17:** హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమ్మెల్యే, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటుపరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు- చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు.

వివరాలు 2లో

## కంచె గచ్చిబౌలి
# భూములను కాపాడాం

- బిఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ



**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్17:** కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు-పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు

వివరాలు 2లో

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్‌లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ-లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేలకు కేటాయించిన భూములు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ- హబ్‌ను ఏర్పాటు- చేస్తామన్నారు. సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీం రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ-జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## కంచె గచ్చిబౌలి భూములను కాపాడాం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ-ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు- పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## గాంధీలది త్యాగాల కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్ ఇడి కార్యాలయంముందు ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక చార్జిషీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని చేర్చడంపై కాంగ్రెస్ నేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చింది.

## జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కమిటీల ఏర్పాట్లు-,లక్షల సంఖ్యలో అభ్యర్థ నలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామా లకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తుల ను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షం గా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు- డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్‌జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణిం చకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు- ఆయన స్పష్టం చేశారు. కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీనోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటు-వంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు-వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరిం చింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణా త్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ- లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీం కోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు ఆధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్‌ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ఎ కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.

## కెటిఆర్‌కు మతి భ్రమించింది

- అందుకే చిల్లర మాటలు మాట్లాతున్నాడు
- నోరు అదుపులో పెట్టుకోకుంటే శాస్తి తప్పదు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్17:** ప్రజా ప్రభుత్వం పైన కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ బీర అయిలయ్య విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని, కేటీఆర్ వెకిలి చేష్టలతో మాట్లాడుతున్నాడని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..లేకుంటే నాలుక కోస్తామని, అవినీతి డబ్బుతో పెట్టిన పింకీ మీడియా తో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చేస్తున్నాడని మండిపడ్డారు. చిల్లర మల్లర రాజకీయాల్లో చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో తిరగనివ్వరని, పేదలకు సన్నబియ్యం ఇస్తు పేదోడి బువ్వ పెడుతుంటే ఓర్వలేక ప్రభుత్వాన్ని పడగొడతామని నీచాతి నీచంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం గురించి, ముఖ్యమంత్రి గురించి మరోసారి మాట్లాడితే గ్రామాల్లో ప్రజలు రాళ్లతో కొడతారు..జాగ్రత్త అని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చుతామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని, రియల్టర్లు, బ్రోకర్లు, భూ స్కాం లు చేసిన వారు చందాలు ఇస్తున్నరని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనమని చందాలు ఇస్తున్నారని మాట్లాడుతున్నాడని, మీ లాగా సంతలో పశువుల్లా మా ఎమ్మెల్యేలు అమ్ముడుపోరు.. ప్రజలు ఎన్నుకున్న నిఖార్సైన ఎమ్మెల్యేలు అని ఆయన వ్యాఖ్యానించారు. మా ఎమ్మెల్యేలు ఎవరూ అమ్ముడు పోవడానికి సిద్ధంగా లేరని, నీ నాయకత్వం నచ్చకనే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా పార్టీకి వచ్చారన్నారు. ధరణితో భూములను కొల్లగొట్టి ఆ డబ్బుతో ఎమ్మెల్యేలను కొనాలని కేటీఆర్ చూస్తున్నాడి ఆయన మండిపడ్డారు. కేటీఆర్..నీ అయ్య జేజమ్మ దిగివచ్చినా పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది...రాసి పెట్టుకో అని, అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెట్టారు.. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చిన సిగ్గు రాలేదన్నారు.




## సచివాలయ ముట్టడికి పార్ట్ టైమ్ అధ్యాపకుల యత్నం

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్17:** సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 21న సవరించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీల పార్ట్‌టైం అధ్యాపకులు సెక్రటేరియట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, పార్ట్-టైం లెక్చరర్లకు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం వారిని వానుల్లో ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీ-ల్లో 900 మంది పార్ట్-టైం అధ్యాపకులు ఉన్నారని, జీవో 21 ప్రకారం రెగ్యులర్ అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తే తమ ఉద్యోగాలు పోతాయన్నారు. దీంతో తమ కుటు-ంబాలు రోడ్డుపాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అధ్యాపక నియామకాల్లో పార్ట్-టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. జీవో 21కి వ్యతిరేకంగా పార్ట్ -టైమ్ అధ్యాపకులు గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## సొరంగం మార్గంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

- మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు



**అక్షరవేదం/అచ్చంపేట,ఏప్రిల్17:** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్టులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకీ పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు- తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు- చేసినట్లు-, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు-, సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు- పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇస్త్రీ వాలాకు భరోసగా గొడుగు బహుకరణ

**అక్షరవేదం/గోదావరిఖని: ఎప్రిల్17:** గోదావరిఖని విట్టల్ నగర్ పార్కు సమీపంలో ఇస్త్రీ షాపు నిర్వహించే నిరుపేద రజకునికి గురువారం నల్లి ప్రసాద్ కుమార్ జన్మదినం సందర్భంగా భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమా ఆధ్వర్యంలో గొడుగును బహుకరించారు. ఎటువంటి నీడ లేనటువంటి రజకునికి ఈ గొడుగును ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉందని, గొడుగు వల్ల మరి కొంతసేపు తాను పనిచేసుకుంటానని రజకుడు భావోద్వేగానికి గురయ్యాడు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బొల్లం మధుబాబు, పైడిపల్లి దీపక్ కుమార్, ఎండి హాకీమ్, 12వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సది పాల్గొన్నారు.

# సిఎస్పి టిబిజికెఎస్ పిట్ కార్యదర్శిగా పుప్పాల రవీందర్



**అక్షరవేదం/గోదావరిఖని: ఎప్రిల్17:** ఆర్జీ1 పరిధిలో జీడికే సిఎస్పి పిట్ సెక్రటరీ పరిచయ కార్యక్రమం సీఎస్పీ ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిట్ సెక్రటరీగా ఎన్నికైన పుప్పాల రవీందర్ ని ఇంచార్జ్ హెచ్ ఓడి హరీష్ కి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆర్జీ1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ మాట్లాడుతూ.. కార్మికులకు ఏ సమస్య వచ్చినా టీబీజీకేఎస్ యూనియన్ ముందుండి పోరాడుతుందని గత పది సంవత్సరాల్లో కార్మికులకు అనేక హక్కుల సాధించిందని ఇప్పుడు కూడా కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతామని అన్నారు.టీబీజీకేఎస్ జాయింట్ సెక్రెటరీ చెల్పురి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోలాడి శ్రీనివాసరావు, దూట శేషగిరి, మీస రాజు, ఉప్పులేటి తిరుపతి, వాసర్ల జోసెఫ్, జనగామ మల్లేష్, కొప్పుల శ్రావణ్, మీస రాజు, భాస్కర్, తొగరి నరేష్, దేవేందర్, ప్రసాద్, రాజ్ కుమార్, శ్రీనివాసరెడ్డి, అనురాజ్, మల్లారెడ్డి విక్రమ్, సాధిక్ అలీ, తిరుపతి, కిరణ్‌లు పాల్గొన్నారు.

# స్వర్గీయ దుద్దిల్ల శ్రీ పాదరావు 26వ వర్ధంతి సందర్భంగా ఈపుష్పకంటి ఆసుపత్రి వైద్య సేవలు





**అక్షర వేదం/కాటారం:ఏప్రిల్ 17:** పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి చికిత్స శిబిరం ఉచిత కంటి అద్దాల పంపిణీ ఏర్పాటు చేసి శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని వివిధ బ్యాచ్ లుగా విభజించి ఒక బ్యాచ్ ని ఆదివారం రోజున హైదరాబాద్ తరలించి వారికి నాణ్యమైన శస్త్ర చికిత్స చేపించి వారికి అన్నివిధులుగా దగ్గరుండి చూసుకొని తిరిగి వారి వారి ప్రాంతాలకు మంగళవారం రోజున, క్షేమంగా తీసుకు వచ్చి అలాగే అదే రోజున మరొక బ్యాచ్ ని తీసుకువెళ్లి దగ్గరుండి ఆపరేషన్ చేయించి వారి వారి ప్రాంతాలకు క్షేమంగా తీసుకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు లైజనింగ్ ఆఫీసర్ మహేంద్రనాథ్ యాదవ్.

# ఖనిలో కాంగ్రెస్ నల్ల బ్యాడ్జీలతో నిరసన

- సోనియా, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులను ఖండిస్తూ బిజెపికి వ్యతిరేకంగా నిరసన



**అక్షర వేదం/గోదావరిఖని: ఏప్రిల్ 17:** టిపిసిసి పిలుపు మేరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఫ్లకార్డులతో గురువారం నిరసన తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ పత్రికా కేసులో ఈడి సోనియా, రాహుల్ గాంధీ లను చేర్చడం దారుణమని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నుండి కాంగ్రెస్ పై దాడులు కొనసాగుతున్నాయని అన్నారు. బిజెపి నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా బీజేపీ తన వైఖరిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా నిరసన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, కొలిపాక సుజాత మల్లయ్య, ముస్తఫా, పాతిపల్లి ఎల్లయ్య, గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్ తేజస్విని, దిటి బాలరాజు, జాలి రాజమణి, బాల రాజ్ కుమార్, నాయిని ఓదెలు యాదవ్, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, యుగంధర్, సింహాచలం, కౌటం సతీష్, నజీముద్దీన్, కూడిదల శివ, ఉదయ్ రాజ్, దాసరి విజయ్, ఎండి యాకూబ్, ధూళికట్ట సతీష్, ఫజల్ బేగ్, అనుమ సత్యనారాయణ, ఆడేపు రవి, మోహిత్ సన్నీ, బాబు మియా, దొంతుల కిరణ్, ఎండి గపూర్, సమ్మెట సప్న తదితరులు పాల్గోన్నారు.

# భారత్ గౌరవ ట్రైన్ యాత్ర సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్ : టూరిజం జిఎం డి.ఎస్.జి.పి కిషోర్




**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 17:** హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ ట్రైన్ యాత్ర సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్ అందుబాటులో ఉన్నాయని జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి కిషోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రైల్వే క్యాటరింగ్ , టూరిజం కార్పొరేషన్ ద్వారా భారత గౌరవ టూర్ పేరుతో ప్రత్యేకంగా దేశంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను హైదరాబాద్ నుంచి పర్యటనకు ప్యాకేజీలు తయారు చేసిందని, వీటిలో ట్రైన్ జర్నీ బస్ జర్నీ హొటల్ భోజన ఖర్చులు, గైడ్ తో సహా సైట్ సీయింగ్ ఉంటాయని అన్నారు. భారత గౌరవ టూర్ లో భాగంగా హైదరాబాద్ నుంచి ఐదు ప్యాకేజీ లలో ప్రత్యేక ట్రైన్లు ఉన్నాయని తెలిపారు. మొదటి ప్యాకేజ్ ఏప్రిల్ 23 నుంచి మే రెండు వరకు 9రాత్రులు, 10 రోజులలో హరిద్వార్, రిషికేష్ వైష్ణో దేవి, ఆనంద్ పూర్, నైనా దేవి, అమృత్ సర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరికి 18 వేల 150రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. రెండవ ప్యాకేజ్ మే 8నుంచి మే 17 వరకు 9 రాత్రులు, 10 రోజులలో వారణాసి, పూరి, గయా, అయోధ్య, ప్రయాగ్ రాజ్, కోణార్క్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 16 వేల 800 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. మూడవ ప్యాకేజ్ కింద మే 22 నుంచి మే 30 వరకు 8రాత్రులు, 9 రోజులలో అరుణాచలం, రామేశ్వరం, తంజావూర్, కన్యాకుమారి, త్రివేంద్రం , త్రిచి, మదురై పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14వేల 700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. నాల్గవ ప్యాకేజ్ కింద జూన్ 4 నుంచి జూన్ 12 వరకు 8 రాత్రులు, 9 రోజులలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీమశంకర్, ఘృశ్నేశ్వర్, ఎల్లోరా, మోహం, నాగ్ పూర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14 వేల 700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. భారత రైల్వే సంస్థ నిర్వహిస్తున్న భారత గౌరవ టూర్ లో పాల్గొనాలి అనుకుంటే www.irctc-tourism.com వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో లేదా సికింద్రాబాద్ రోడ్డు లోని ఐ.ఆర్.సి.టి.సి, మూడవ ఫ్లోర్, ఆక్స్ఫర్డ్ ప్లాజా, సికింద్రాబాద్ నందు బుక్ చేసుకోవాలని, ఇతర వివరాలకు 04027702407, 9701360701, 9281495845, 9281495843, 9281030750, 9281030740 ఫోన్ నెంబర్ల లో సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- పేదలకు సన్నబియ్యం పంపిణి చారిత్రాత్మకం
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు



**బచ్చన్నపేట ఏప్రిల్ 17(అక్షరవేదం):** పేద వారి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు. అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభు త్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రం లో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని మధ్య దళారులకు అమ్మివారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్లీ మనకు అమ్మే పరిస్థితి ఉండేది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ పరిస్థి తులన్నీ చూసి పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుపై దేశంలోనే మొట్ట మొదటిసారిగా రాష్ట్రంలో ఆరు కిలోల సన్నంబియ్యం అని పంపిణీ చేసస్తున్నారన్నారు. దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభిం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రస్తుతం ప్రతి ఇంటికి కరెంటును అందిస్తోందని తెలిపారు. గతంలో రోడ్డు ఎక్కితే గాని రైతన్నకి నీటిని విడుదల చేసే పరిస్థితి ఉందని కానీ ప్రజా ప్రభుత్వంలో రైతు అడగకముందే నీటిని విడుదల చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అంద జేస్తామన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగణన చేసి బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిం చడం జరిగిందని అలాగే 30సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందన్నారు. ఈ రెండు చారిత్రాత్మక బిల్లులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నామని తెలిపారు.ఆయన వెంట పలువురు నాయకులు వున్నారు.

# మహిళలకు పెన్సన్లు ఇవ్వరా..?

- ప్రజలకిచ్చిన హామీలు అమలయ్యాకనే ఒట్లు అడగాలి: కోరుకంటి చందర్



**అక్షరవేదం/గోదావరిఖని: ఎప్రిల్17:** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడుగాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికల్లో అధికారం కోసం సాధ్యంకాని హామీలను ఇచ్చారని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం చేతకాని కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలు వస్తున్న నేపధ్యంలో జై బాపు, జై బీమ్, జై సమ్మిదాన్ అంటూ రాజ్యాంగ పరిరక్షణ అంటూ ప్రజలను మోసం చేయడానికి బయలు దేరారని ఎద్దేవా చేశారు. 60సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీయే ఈ దేశాన్ని పాలించినప్పుడు ఎంతవరకు రాజ్యాంగాన్ని అమలు చేశారని ప్రశ్నించారు. అబద్ధపు పాలన కారణంగానే కాంగ్రెస్ పార్టీ దేశంలో రెండు రాష్ట్రాలకే పరిమితం అయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు చేస్తున్న మోసాలను బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు వివరించనున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ముఖ్యమైన 4వేల ఫించన్, మహిళలకు నెలకు 2500 రూపాయలు, డిగ్రీ చదివిన విద్యార్థినులకు స్కూటీలు, కల్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బాదె అంజలి, నూతి తిరుపతి, నీరటి శ్రీనివాస్, అచ్చే వేణు, సట్టు శ్రీనివాస్, ముద్దసాని సంధ్యారెడ్డి, చల్లా రవీందర్ రెడ్డి, తిమోతి, మేడి సధయ్య, కొడి రామకృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యతతో కూడిన సన్న బియ్యం పంపిణీ చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి:** పెద్దమందడి మండలం జంగమయ్య పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాలచందర్ స్వగృహంలో పేదలకు అందజేస్తున్న సన్న బియ్యం తో వండిన ఆహారాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గురువారం సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం పేదలకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర మొత్తంలో దాదాపు మూడు కోట్ల నాలుగు లక్షల మంది పేదలకు సన్నబియ్యం అందుతున్నాయని వారన్నారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.పేదలకు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో జంగమయ్యపల్లి గ్రామ ప్రజలు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్ , పెద్దమందడి మండల్ సింగల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, జిల్లా ఎఐసిసి ఉపాధ్యక్షులు నాగార్జున, మండల్ బీసీ సెల్ అధ్యక్షుడు రఘు, పెద్దమందడి మండల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై మే 20న సమ్మె: సిఐటీయు



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్17:** గోదావరిఖని శ్రామిక భవన్ లో గురువారం జరిగిన సమావేశంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహించిన సామాజిక ఉద్యమ నిధి 38వేల 640 రూ"లను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, భూపాల్ లకుఎస్.సి.ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జె. మల్లికార్జున్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై పనిచేస్తున్న కెవిపిఎస్, సంఘం, స్వచ్ఛంద సంస్థలకు అండగా నిలవాలని సిఐటియు రాష్ట్ర కమిటీ భావించి ఈ రాష్ట్రంలో ఏప్రిల్ మాసం అంతా సామాజిక ఉద్యమకారుల వర్ధంతులు జయంతుల సందర్భంగా, పెద్ద ఎత్తున కార్మిక వర్గంలో సామాజిక సంఘీభావ ఉద్యమ నిధి సేకరించాలని పిలుపునివ్వడంతో సిఐటియు పెద్దపెల్లి జిల్లా కమిటీ పెద్ద ఎత్తున 38,640 రూపాయలు సేకరించి రాష్ట్ర కమిటీకి అందించినందుకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశంలో కార్మికులకు రక్షణగా ఉన్నటువంటి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు పెట్టుబడుదారులకు అనుకూలంగా 2025 ఏప్రిల్ నుంచి అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్న సందర్భంలో భారతదేశంలోని కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు మే 20న పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని, ఈ సమ్మెలో భారతదేశ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారంగా ఉన్న సింగరేణి సంస్థను నిర్వీర్యం చేస్తూ బొగ్గు బ్లాక్ లను పెట్టుబడిదారులకు ఈ వేలంతో అమ్మే ప్రయత్నం చేస్తున్నారని, కనీస వేతనాలు 26 వేల రూపాయలు నిర్ణయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అందుకే ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై, కార్మిక చట్టాలు హక్కుల రక్షణ కోసం, మే 20న జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేల్పుల కుమారస్వామి, మెండే శ్రీనివాస్, ఎన్, బిక్షపతి, ఎం రామాచారి, ఎంఏ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన సింగరేణి అధికారులు



**అక్షర వేదం/రామగుండం కోల్ సిటీ : ఏప్రిల్17:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సింగరేణి కార్మిక నివాస గృహాల దగ్గరలో ఉన్న పలు డివిజన్లో సింగరేణి అధికారులు ఆర్జి1 ఎస్ ఈ వసంత్ కుమార్, ఆర్జి1 సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ చేసి డివిజన్లో స్వీపెర్స్ డ్రైన్ క్లీనర్, లిఫ్టర్స్ పని వివరాలను, పారిశుద్ధ్య ప్రణాళిక వివరాలను తెలుసుకున్నారు. ఇంటింటికి చెత్త సేకరణ, స్వచ్ఛ ఆటో విధానాలపై కార్మికులను,డ్రైనేజ్ శుభ్రపరిచేవిధానం ప్రజలను అడిగి, పరిశీలించి సమాచారాన్ని తీసుకున్నారు. ఈ సింగరేణి అధికారుల, సానిటరీ ఇన్స్పెక్టర్స్ లింగాల కుమారస్వామి, ఆడెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిరుపేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**• దళితవాడలో సన్న బియ్యం భోజనం చేసిన ఎమ్మెల్యే కలెక్టర్**



అక్షర వేదం/పెద్దమందడి : నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మారుమూల ప్రాంతాల్లోని పేదలు సైతం, ఎమ్మెల్యే ఎంపీ, కలెక్టర్లు, సంపన్నులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుగురువారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రం దళితవాడ లోని నరసమ్మ ఇంట్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి భోజనం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసేసన్నబియ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పెద్దమందడి మండల తాసిల్దార్ సరస్వతి, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నా మోది

**• కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూడలేకే అక్రమ కేసులు నమోదు:**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



అక్షర వేదం/వనపర్తి: కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేని మోడీ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి పేర్కొన్నారు నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వనపర్తి శాసనస భ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారుప్రతిపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని కూడగట్టుకొని వెంటిలేషన్ పై సర్కారును కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారుకాంగ్రెస్ పార్టీ పై కక్ష దింపు చర్యలు ఇలాగే కొనసాగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారుకార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఖిల్లా ఘణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అమిలోయిడోసిస్ నిర్ధారణ పరీక్షను ప్రారంభించిన డా.లాల్ పాథ్ ల్యాబ్స్

హైదరాబాద్, ఏప్రిల్ 17 (అక్షర వేదం) : ప్రపంచ స్థాయి రోగనిర్ధారణను భారత దేశానికి తీసుకురావడమే లక్ష్యంగా డయాగ్నొస్టిక్ హెల్త్ కేర్ రంగంలో అగ్రగామి ఐన డాక్టర్ లాల్ పాథ్ ల్యాబ్స్ లిమిటెడ్(డీఎల్ పీఎల్) లేజర్ క్యాప్చర్ మైక్రోడిసెక్షన్, మాస్ స్పెక్ట్రోమెట్రీ సాంకేతికతల ద్వారా అమిలోయిడ్ టైపింగ్ ను ప్రవేశపెట్టినట్టు డాక్టర్ లాల్ పాత్ ల్యాబ్స్ సిఇఒ శంఖ బెనర్జీ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది వివిధ రకాల అమిలోయిడ్ ప్రొటీన్లను ఖచ్చితంగా గుర్తించగలిగే ఒక అధునాతన పరీక్ష అన్నారు. ఈ పురోగతితో డీఎల్ పీఎల్ దక్షిణ ఆసియాలో ఈ ప్రత్యేకమైన పరీక్షను అందించిన మొదటి డయాగ్నొస్టిక్ చైన్ గా గుర్తింపు పొందిందన్నారు. దేశ వ్యాప్తంగా లభ్యత–నమూనాలను ఎక్కడి నుంచైనా సేకరించి, పరీక్ష కోసం న్యూఢిల్లీలోని రోహిణిలోని నేషనల్ రిఫరెన్స్ ల్యాబ్ కు పంపవచ్చన్నారు. ఆర్ అండ్ డి హెడ్, రెనాల్ పాథాలజీ, ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ డైరెక్టర్ డాక్టర్ అలోక్ శర్మ మాట్లాడుతూ ఈ పరీక్షను లండన్(యుకె)లోని నేషనల్ అమిలోయిడోసిస్ సెంటర్ మార్గదర్శకత్వంలో డీఎల్ పీఎల్ ప్రారంభించిందన్నారు.

## సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపైన అక్రమ కేసులు

**• వనపర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో**

**పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**



అక్షర వేదం/వనపర్తి: చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా, బిజెపి పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అనే కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి దగ్గరవుతుంది అనే దురుద్దేశ్యంతో రాజకీయ కక్షలో భాగంగ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ నేషనల్ హెరాల్డ్ కేసు లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపైన అక్రమ కేసులు విధించడం జరిగింది.ఈ పిరికిపంద చర్యలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా భయపడరు అని చెప్పారు.ఈ కార్యక్రమం లో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, వనపర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి,కిసాన్ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎండి సమాధ్ మైనారిటీ ప్రెసిడెంట్, సేవాదళ్ అధ్యక్షులు జాను,పట్టణ సీనియర్ నాయకులు చీర్ల జనార్దన్, ఎండి బాబా, నాగరాజు,అబ్దుల్లా,పెద్దమందడి మండల పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, శేఖర్ యాదవ్ చిన్నంబాయి మండల పార్టీ ప్రెసిడెంట్,వనపర్తి మండలం అధ్యక్షులు కడుకుంట్ల రవి, నారాయణ, గోవిందు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## త్వరలోనే ప్రతి ఒక్కరికి భూదార్ కార్డు ఎమ్మెల్యే



అక్షర వేదం/వనపర్తి : ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.గురువారం ఖిల్లా గణపురం, పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు – 2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను రైతులకు వివరించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం – 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు.ఇవే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిస్తుందని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు సైతం కట్టించేందుకు వేగంగా అడుగులు ముందుకు వేస్తుందని అన్నారురాజీవ్ యువ వికాసంతో యువతకు స్వయం ఉపాధి బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతేకాకుండా, మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించడం, మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి ఆర్టీసీ లో పెట్టించి మహిళల్ని వాటికి యజమానులను చేస్తుందన్నారు. విద్యార్థుల చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ తొలి 3డీ ప్రింటెడ్ సైనిక నిర్మాణం ఏర్పాటు



హైదరాబాద్, ఏప్రిల్ 17 (అక్షర వేదం) : పూర్తి స్వదేశీ సాంకేతికతతో సింప్లిఫోర్జ్ క్రియేషన్స్, ఐఐటీ హైదరాబాద్ సంయుక్తంగా లేహ్‌లో సముద్ర మట్టానికి 11 వేల అడుగుల ఎత్తులో దేశ తొలి 3డీ ప్రింటెడ్ రక్షణాత్మక సైనిక నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. ఐఐటీ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ కేవీఎల్ సుబ్రమణ్యం మార్గదర్శనంలో సింప్లిఫోర్జ్ క్రియేషన్స్, ఐఐటీ హైదరాబాద్ బృందాలు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసే ప్రత్యేక 3డీ ప్రింటింగ్ సాంకేతికతను అభివృద్ధి చేశాయని సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ సీఈఓ ధ్రువ్ గాంధీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారత సైన్యం తరపున ప్రాజెక్ట్ ప్రబల్‌లో భాగంగా ఐఐటీ పీహెచ్‌డీ విద్యార్థి అరుణ్ కృష్ణన్ ఇందుకు సహకారంతో ఈ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. అత్యంత ఎత్తైన ప్రదేశాలు, తక్కువ ఆక్సిజన్ ఉన్న ప్రాంతాల్లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 3డీ నిర్మాణంగా ఇది గుర్తింపు పొందిందన్నారు. సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ ఎండీ హరికృష్ణ జీడిపల్లి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ మేక్–ఇన్–ఇండియా సంకల్పాన్ని కలగలిపి భవిష్యత్ సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తుందన్నారు. ప్రపంచంలోనే తొలి 3డీ ముద్రిత వంతెనను, మొదటి 3డీ ముద్రిత ప్రార్థనా మందిరాన్ని నిర్మించిన ఘనత తమకే దక్కిందన్నారు.

## కటింగులు లేకుండా ధాన్యం కొనుగోల్లు..

**• త్వరలోనే కాలువల పూడుకతీత పనులు**

**• రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**

**• రైతులందరూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలి**

**• పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

అక్షర వేదం/సుల్తానాబాద్ :ఏప్రిల్ 17 : సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల సింగిల్ విండో ఆధ్వర్యంలో గురువారం దేవునిపల్లె, కొదురుపాక, నారాయణపూర్, చిన్నకల్వల గ్రామాల్లో దాన్యం కొనుగోలు సెంటర్లను స్థానిక నాయకులతో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ఎలాంటి కటింగులు లేకుండా గతంలో మాదిరిగానే ధాన్యం కొనుగోలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే గుర్తింపు పొందిందని అన్నారు. ప్రస్తుత పంట కాలానికి సాగునీటి సమస్య లేకుండా చూస్తామని చెప్పారు. ఈసారి కాలువ చివరి భూములకు సైతం నీళ్లు అందించినట్టు చెప్పారు. ప్రణాళికాబద్ధంగా ఎస్సారెస్పీ నీటిని వినియోగించడం వల్లే ఇది సాధ్యపడిందని చెప్పారు. రైతులు కూడా పూర్తిగా సహకరించారని తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ఈసారి కూడా సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని చెప్పారు. సీడ్ వడ్లకు, పంటలకు కూడా డిమాండ్ పెరిగిందన్నారు. రైతులు కచ్చితంగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో పొందుపరిచిన ప్రభుత్వ నిబంధనలను పాటించి రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నకల్వల సింగల్ విండో సొసైటీ పరిధిలోని 9 గ్రామాల లోని 920 మంది రైతులకు కాంగ్రెస్ సర్కార్ అదనంగా అందిస్తున్న బోనస్ ద్వారా (2,58,54,000/–) 2 కోట్ల 58 లక్షల 54 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, దేవరనేని మోహన్ రావు, చిలుక సతీష్, సీఈవో వి. రమేష్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, సాగర్ రావు, రమేష్, కాంగ్రెస్ నాయకులు, మాధవ రావు, కొండల్ రావు, సాగర్ రావు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ రజోత్సవ సభను విజయవంతం చేయాలి

అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 17: రాయికల్ మండల కొత్తపేట మరియు ఒడ్డెలింగాపూర్ శివాజీనగర్ గ్రామాల బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్వంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికీ ముఖ్య అతిధిలుగా పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ మరియు మండల , పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి పాల్గొని ఈ నెల 27 న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మందుల శ్రీను వాస్, ఒడ్డెరకాలనీ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం నర్సయ్య, మాజీ ఏ ఎం సి డైకర్టర్ మాద రమేష్, నాయకులు చింతలపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్ఫోద్దిన్, మహేష్, సురేష్ , నడ్పి నర్సయ్య, శంకర్, వెంకటేష్ మరియు ఆయా గ్రామాల బి.ఆర్.యస్ పార్టీ నాయకులు ',కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్‌గా చిన్నలింబాద్రి గౌడ్



అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 17: బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ గా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక,సామాజిక సేవకులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్ ను బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ బుధవారం నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నలింబాద్రిగౌడ్ మాట్లాడుతూ..... నాపై నమ్మకం ఉంచి నాకు జగిత్యాల జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ కు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక విప్లవం మొదలైందని,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపే దిశగా భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తానని తెలిపారు. రాజ్యాధికార సాధననే బీసీలకు అంతిమ లక్ష్యం కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ పెండెం గంగాధర్,భోగ గంగాధర్,మైనం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 17: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఉప్పుమడుగు ఫ్యాక్స్ చైర్మన్ దీటి రాజరెడ్డి వైస్ చైర్మన్ దుంపల స్వామి రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో ఉప్పుమడుగు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారి మనోజ్, కార్యనిర్వాహణాధికారి తిరుపతి,రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఫ్యాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

అక్షర వేదం/జైపూర్: మంచిర్యాల్ జిల్లా జైపూర్ మండల లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జైపూర్ ఆధ్వర్యంలో పౌనూర్, శివారం,గోపాల్ పూర్, వేలాల, కుందారం, నర్సింగాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి,చల్ల సత్యనారాయణ రెడ్డి, ఫయాజ్, జాడి సారయ్య, తుమ్మల దేవేందర్ రెడ్డి, బక్క రెడ్డి, సీతరెడ్డి, చల్లా విశ్వంభ రెడ్డి, ఆవిడపు గణేష్, పాపిరెడ్డి, మంతెన లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా గాయత్రి డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు





**అక్షర వేదం/పెద్దపల్లి, ఏప్రిల్ 17:** పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ లో గల రెడ్డి ఫంక్షన్ హాల్ లోఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ..నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని,మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ధరూర్‌లో రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు



**అక్షర వేదం/ధరూర్ ఏప్రిల్ 17:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా గద్వాల – ధరూర్ రోడ్డులో రెండు బైకులు ఢీకొని మాల్దొడ్డి గ్రామానికి చెందిన రాము మరియు కే టి దొడ్డి గ్రామానికి చెందిన రేవన్న కు తీవ్ర గాయాలయ్యాయి. ఒకరికి కాలు విరగగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలియజేశారు. రోడ్డుపై ఉన్న గుంతలను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు తెలియజేశారు. ధరూర్ మండల కేంద్రంలోని గద్వాల్ వెళ్లే దారిలో చాలావరకు గుంతలు పడ్డాయి వాటిని వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు వెంటనే గుంతలు పూడ్చి బాగు చేసి ఇటువంటి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని వాహనదారులు కోరారు.

# బాసు హనుమంతు నాయుడు రాకతో దద్దరిల్లిన బోయలగుడ్డెం



**అక్షర వేదం/జోగులంబ గద్వాల్:** పాతికేళ్ల బిఆర్ఎస్ పార్టీ పేరంటానికి పెద్ద ఎత్తున తరలిరావాలి. చలో వరంగల్ సభపై కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ ,గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కు నియోజకవర్గం నుంచి గులాబీ దండు భారీ సంఖ్యలో కదం తొక్కాలని బాసు శ్యామల హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు. గురువారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బోయలగుడ్డెం గ్రామంలో చలో వరంగల్ సభపై కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకముందు,బాసు హనుమంతు నాయుడును బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు వాల్మీకి నాగరాజు గ్రామస్తులతో కలిసి,బాణసంచా కాల్చి ,పెద్ద ఎత్తున స్వాగతం పలికారు అనంతరం,గట్టుమీద వెలిసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ సభకు గ్రామ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు అన్నారు. వరంగల్ సభకు బయలుదేరే ముందు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించుకొని బస్సుల్లో బయలుదేరాలని సూచించారు... ఈ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వ అమలు కాని హామీలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని వారన్నారు...ఒక ప్రాంతీయ పార్టీ పాతికేళ్లుగా క్రియాశీలకంగా ప్రజల కోసం అంకితమై పని చేయడం చాలా అరుదుఅన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ తర్వాత అంతటి ఘనత బీఆర్ఎస్ కే దక్కిందన్నారు. అందుకే.. బీఆర్ఎస్ పాతికేళ్ల సంబురం పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. చక్రధర్ రావు,మోనేష్,అంగడి బస్వరాజు, డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,గంజిపేట రాజు,జై సింహ రెడ్డి,ఎస్.రాము నాయుడు,బాసు గోపాల్,రాజు నాయుడు రాములు,తిరుమలేష్,రాయపురం వీరేష్,వాల్మీకి నాగరాజు,ఎండి.మాజ్,తిమ్మప్ప గౌడ్, ముని మౌర్య,నరసింహులు, బి కె వీరేష్,లింగన్న, శేఖర్ గౌడ్,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,వార్డ్ మెంబర్లు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నైని బొగ్గుబ్లాక్‌తో దేశంలోనే సింగరేణి చరిత్ర సృష్టిస్తుంది: ఐఎన్టియుసి జనక్ ప్రసాద్

- ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జనక్ ప్రసాద్



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 17:** సింగరేణి కాలరీస్ సంస్థ తన 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో అడుగుపెట్టింది. ఒడిశా రాష్ట్రం అంగూల్ జిల్లాలో ఉన్న నైనీ బొగ్గు బ్లాక్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఏప్రిల్ 16న వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ఘట్టం సంస్థ చరిత్రలో చారిత్రకమైన మైలురాయిగా నిలిచిపోతుందని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం డిప్యూటీ సీఎం ని హైదరాబాదులో కలిసి జనక్ ప్రసాద్ శాలువాతో సన్మానించి సింగరేణియుల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత, సింగరేణిలో కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం, అలాగే రాష్ట్రానికి బయట బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం సంస్థ విస్తరణకు దోహదంగా నిలుస్తోందని జనక్ అన్నారు.

# క్రైస్తవులంతా శాంతి ర్యాలీ



**అక్షర వేదం/కేసముద్రం:** మండల కేంద్రంలో కేఎంపిఎఫ్,కేఎంసివైఎఫ్ ఆధ్వర్యంలో సంయుక్త గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన క్రైస్తవ సంఘాలు కలిసి శాంతి ర్యాలీ ని ఏర్పాటు చేయగా. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి జెండా ఊపి ప్రారంభించి యేసే నిజమైన రక్షకుడు ఆయన మానవుల రక్షణ కొరకు నరావతారం ఎత్తి మనకోసం తన ప్రాణాన్ని పెట్టాడని కొనియాడారు. మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మునిగె జోసెఫ్ సురేష్ మాట్లాడుతూ సర్వ మానవాళికి యేసే నిజమైన రక్షకుడని కొనియాడుతూ, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమిచాలనే మాటను గుర్తు చేస్తూ అలా జీవించాలి సూచించారు. కె ఎం సి వై ఎఫ్ అధ్యక్షులు వెంకట్ కన్న మాట్లాడుతూ కేసముద్రం ప్రజల కోసం ప్రార్థనలు చేసి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లం నాగేశ్వర్ రావు,రావుల మురళీ, చిలువేరు సమ్మయ్య గౌడ్, నీలం దుర్గేశ్,బిర్రు వెంకన్న, పురం రాజమని రమేష్, జాతోత్ హరీష్ నాయక్, వల్లందాస్ రవి,కొమ్ము నాగరాజు,గొడిశాల వెంకన్న, శంకర్,చాగంటి కిషన్,ఎండి పిఎల్ఎఫ్ ఫౌండర్ మల్లెపాక తిమోతి,మాహబుబబాద్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి కుమార స్వామి,మండల క్రైస్తవులు పాల్గొన్నారు.

# నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి దోహదం

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్:** జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం గద్వాల్ మార్కెట్ యార్డ్ లోని భూ భారతి చట్టం–2025 పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ పాల్గొని,భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారుధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. గతంలో ధరణిలో మన జిల్లా టాప్ 10 స్థానంలో ఉందాని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకు రాబోతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్ మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు ఆబాది వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు మే 1వ తేదీ నుంచి గ్రామ పాలన అధికారుల నియామకంతో భూ సమస్యలు సులభతరం అవుతుందని తెలిపారు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాస రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ సుభాన్ గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# అత్యాధునిక హాలిడే రిసార్ట్స్ ప్రారంభించిన స్టెర్లింగ్



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షర వేదం) :** దేశ వ్యాప్తంగా ప్రాముఖ్యమైన అటవీ ప్రాంతాల్లో 14 రిసార్టులను స్థాపించి ప్రముఖ వైల్డ్ లైఫ్ హాస్పిటాలిటీ బ్రాండ్లలో ఒకటిగా స్టెర్లింగ్ నిలిచిందని స్టెర్లింగ్ హాలిడే రిసార్ట్స్ ఎండీ, సీఈఓ విక్రమ్ లల్వానీ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇటీవలే మహారాష్ట్రలోని టిపేశ్వర్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో స్టెర్లింగ్ హాలిడే రిసార్ట్స్ అత్యాధునిక లగ్జరీ వైల్డ్ లైఫ్ రిసార్ట్‌ను ఏడెకరాల్లో ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలోని అత్యంత భద్రంగా ఉండే వన్యప్రాణి గమ్యస్థానాలలో ఒకటని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటకాలు అందుబాటులో ఉంటాయన్నారు. రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి టీవీఎన్ రావు, పాలవెల్లి సీపీఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన సీపీ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ వన్యప్రాణి పటంలో టిపేశ్వర్ ఒక రహస్య రత్నం అన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మన బాధ్యత: గట్ల రమేష్



**అక్షర వేదం/ గోదావరిఖని: ఏప్రిల్ 17:** రామగుండం కార్పోరేషన్ పరిధి 43వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ ఆధ్వర్యంలో గురువారం జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు డివిజన్ లోని ఇంటింటికి తిరుగుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ విశిష్ట సేవలను తెలియజేస్తు, దేశంలో స్వపరిపాలన సౌలభ్యం కొరకు, ఆర్థిక అసమానతలు తొలగించేందుకు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గురించి వివరించడంతో పాటు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 15నెలల్లోనే జరుగుతున్న సంక్షేమ పథకాల తీరుతెన్నులు ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో, ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సొల్లు రామస్వామి, ఎరుకల రామకృష్ణ, మాడిశెట్టి అశోక్, రావుల స్వరాజ్, మంతెన శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మత్తులు

**అక్షర వేదం/ధరూర్:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రం నుండి గద్వాల వెళ్లే రహదారిపై ఏర్పడ్డ గుంతల కారణంగా ఇటీవల జరిగిన వరుస ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతల నుంచి వాహనదారులకు తాత్కాలిక మోక్షం కల్పించారు. ధరూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి చొరవతో గుంతల పూడిక పనులు శరవేగంగా జరిగాయి. గుంతల వల్ల ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు తాత్కాలిక మరమ్మత్తులతో కాస్త ఉపశమనం పొందారు. ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన శ్రీనివాస్ రెడ్డి చేయూతపై వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు రోడ్డును పూర్తిస్థాయిలో ప్యాచ్ వర్క్ చేసేందుకు ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు తమవంతు కృషి చేస్తామని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.



# భూ భారతి చట్టంపై విస్తృత ప్రచారం: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**• పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం • ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు • మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక • భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు**



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 17:** నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టంపై రైతులకు ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం రామగుండం మండలం లోని ఎన్టిపిసి మిల్లినియం హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , రామగుండం తహసిల్దార్ ఈశ్వర్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లో ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ గద్వాల్ నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా




**అక్షర వేదం/జోగులంబ గద్వాల్:** 21-04-2025 నాడు నిర్వహించడం జరుగుతుంది ఇట్టి అప్రెంటిషిప్ మేళా కు హైద్రాబాద్ నుండి వివిధ కంపెనీలు పాల్గొనడం జరుగుతుంది. ఐ. టి. ఐ పాసైన అభ్యర్థులు బాలుర మరియు బాలికలు వినియోగించుకోవలసినది గా ప్రభుత్వ ఐ. టి. ఐ ప్రిన్సిపాల్ ఒక ప్రకటన లో తెలిపారు.అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక జిరాక్స్ సెట్ తీసుకొని తేదీ 21-04-2025 నాడు ఉదయం 10:00 గంటలకు గవర్నమెంట్ ఐ.టి.ఐ గద్వాల్ నందు హాజరు కాగలరని ప్రిన్సిపల్ శ్రీ ఎస్.వి.వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎంపీడీఓకు వినతి పత్రం



**అక్షర వేదం /ధర్మారం: ఏప్రిల్ 17:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో గ్రామీణ ఉపాధి హామీలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

## క్షతగాత్రులను పరామర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**అక్షర వేదం /పెద్దపల్లి :ఏప్రిల్ 17:** అప్పన్నపేట వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడ్డ 29 మంది క్షతగాత్రులను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులకు మనోధైర్యాన్ని అందించి ప్రమాద సంఘటన వివరాలను పోలీస్ వారిని ఆర్ టి సి వారిని అడిగి తెలుసుకొని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించిన విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సుపరిడిండెంట్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం,పెద్దపల్లి ఎ.సి.పి గజ్జి కృష్ణా, సి.ఐ ప్రవీణ్, ఎస్సైలు, వైద్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు మెరుగైన చికిత్స అందించాలి: జిల్లా కలెక్టర్



**అక్షర వేదం/పెద్దపల్లి: ఏప్రిల్ 17:** రాజీవ్ రహదారి పై జరిగిన ప్రమాద బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం పెద్దపల్లి మండలం అప్పన్నపేట అందుగులపల్లి శివారులో రాజీవ్ రహదారి పై ఆర్టిసి బస్సు , లారీ ఢీ కొట్టగా, ప్రమాదంలో గాయపడిన 29 మందిని జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా, బాధితులందరికీ ఫస్ట్ ఎయిడ్ పూర్తి చేసి, అవసరమైన వారిక సేవలు అందిస్తుందని తెలిపారు.ప్రమాదానికి గురైన బాధితులకు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, మరో 10 పదిమంది వైద్య బృందం సకాలంలో అటెండ్ కావడంతో ఎటు వంటి ప్రాణ నష్టం జరగలేదని, ప్రమాద బాధితులకు సత్వరమే మెరుగైన చికిత్స అందించిన వైద్య బృందాన్ని అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్ నుండి తొలగించాలి

**• వనపర్తి జిల్లా సోషల్ మీడియా విభాగం నుండి డిమాండ్ • బిజెపి రాజకీయ వేధింపులకు నిరసనగా ఈ.డి కార్యాలయం ముందు ధర్నాలు నిరసనలు**



**అక్షర వేదం/వనపర్తి:** నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ వాళ్లపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదును ఖండిస్తూ నిరసిసగా గురువారం ఈ.డి కార్యాలయం ముందు నిరసనలు ధర్నాలు చేయాలని టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్రంలో ధర్నాలో పాల్గోని మోదీ ప్రభుత్వని వ్యతిరేకంగా నినాదాలు చేయాలని పిలుపునివ్వడం జరిగిందిటిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మాట్లాడుతూబిటీపీసీసీ పిలుపు మేరకు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా ప్రియతమ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఖిల్లా ఘనపురం మండలం కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ధర్నా చేశారు బిజెపి ప్రభుత్వం,నరేంద్ర మోడీ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయి, ప్రతిపక్ష పార్టీలపై కేసులు పెట్టే పనిలో ఉన్నారుస్వాతంత్ర సమరంలో త్యాగం చేసి, భారతదేశ సర్వసంపదను సమకూర్చినది కాంగ్రెస్ పార్టీ అన్నారునేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్ నుండి తొలగించాలని వనపర్తి జిల్లా సోషల్ మీడియా విభాగం నుండి డిమాండ్ చేశారు.

## దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం..

**• రైతులు ఎవరూ అధైర్యపడవద్దు: పెద్దపల్లి ఎమ్మెల్యే**

**అక్షర వేదం/ఓదెల:** ఓదెల మండలంలోని బయమ్మపల్లి, శానగొండ, రూపు నారాయణపేట మరియు జీలగుంట గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను గురువారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించించన పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని చింతకుంట విజయరమణ రావు అన్నారు. దెబ్బతిన్న పంటలకు సంబంధించి అంచనాలను రూపొందించాలని అధికారులకు సూచించడం జరిగింది అని తెలిపారు. నివేదిక అందిన వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులకు ఎలాంటి సహాయం అందించలేదని ఆయన గుర్తు చేశారు.అనంతరం ఓదెల మండలంలోని పోత్కపల్లి, మడక, కనగర్తి, పిట్టలఎల్లయ్య పల్లి, గుండ్లపల్లి గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల, ఐకెపి ల ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి,అల్లా సుమన్ రెడ్డి కాంగ్రెస్ రెడ్డి రజినీకాంత్, సిరిశెట్టి రాహుల్, అంకం రమేష్, నిర్ల శ్రీనివాస్,అమబలా కొమురయ్య, మహేందర్ రెడ్డి, కార్యకర్తలు , రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## గుండాల నర్సయ్య ముదిరాజ్ సంస్మరణ సభలో పాల్గొని నివాళులు అర్పించిన మెపా..

**• సంఘ సంస్కర్త , సామాజికవేత్త నర్సయ్య ముదిరాజ్ సేవలు అజరామరం: పులి దేవేందర్ ముదిరాజ్**




**అక్షర వేదం/నల్లబెల్లి (వరంగల్):** ఆదర్శమయుడు కమ్యూనిస్ట్ భావాలు గల వ్యక్తి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కేంద్రానికి చెందినగుండాల మదన్ కుమార్ ముదిరాజ్ తండ్రి కీర్తిశేషులు గుండాల నర్సయ్య ముదిరాజ్ సంస్మరణసభ కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ తో పాటు రాష్ట్ర,జిల్లా, మండల కమిటీ సభ్యులు కలసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ....80 దశకంలో ఓంకార్ శిష్యరికంలో నల్లబెల్లి కి సర్పంచ్ గా పని చేసి గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని,వారి కుటుంబ సభ్యులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే కాకుండా కులాలకు, మతాలకు అతీతంగా సేవలు అందించారు.ఇంత ఘన కీర్తి ఉన్న నర్సయ్య ముదిరాజ్ ఆశయ సాధనలో మెపా పయనిస్తుందనీ అన్నారు. అనంతరం మెపా గౌరవ సలహాదా రులు పులి ప్రభాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ఎర్ర జెండా పట్టి ఎన్నో సామాజిక సేవలు చేసిన నర్సయ్య సేవలను,వారి కుమారులను తీర్చిదిద్దిన తీరు అందరికీ ఆదర్శనీయం అన్నారు.మెపా రాష్ట్ర ఉపాధ్యకులు పొన్నం రాజు, ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శులు నీరటి రాజు, సింగారపు రామకృష్ణ,దండు చిరంజీవి ముదిరాజ్, గోనెల రవీందర్,బుల్లెట్ వెంకన్న, పెండ్యాల కృష్ణ, పోలుదాసరి రాము, పులి రాజేష్ ముదిరాజ్, పులి సదానందం ముదిరాజ్, జినుకల మణిదీప్ లు పాల్గొన్నారు.

## డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు జన్మదిన వేడుక

**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 17:** మంథని ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా సీనియర్ జర్నలిస్టుగా సేవలందిస్తున్న పిఎస్ అశోకన్ జన్మదిన వేడుకలు మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులందరు కలిసి గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరు శ్రీనివాస్,కోశాధికారి గడిపల్లి అజయ్ కుమార్ లు మాట్లాడుతూ అశోకన్ గత మూడు దశాబ్దాలుగా ప్రతిష్టమైన విద్యా వ్యవసను మంథనిలో ఏర్పాటు చేసి ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎందరో విద్యార్థిని,విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దారన్నారు.అలాగే పాత్రికేయ రంగంలో ప్రజలకు విషయాత్మకమైన కథనాలు రాస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా సభ్యులు అశోకన్ కు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని పత్రికల డివిజన్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు చేరాల రవీందర్,మంథని లక్ష్మణ్,నాంపల్లి శ్రీనివాస్,తాటి వాసు గౌడ్,ఏగోలపు సంతోష్ గౌడ్,మాదేశి శ్రావణ్ కుమార్,అర్ల సదానందం,ఆకుల వేణు పటేల్,మహావాది సతీష్ కుమార్,రామడుగు సాయి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# మహనీయుల సేవలు స్ఫూర్తిదాయకం

● కాజీపేటలో.. అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవయ్య ఆధ్వర్యంలో.. జయంతి వేడుకలు

● అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులు

**అక్షర వేదం/హనుమకొండ, ఏప్రిల్ 17:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లు దళిత జాతికి రెండు కళ్ళు లాంటి వారని, ఒకరు రాజ్యాంగాన్ని రచించిన రైటర్ అయితే.., మరొకరు రాజ్యాంగాన్ని అమలు చేయుటలో ఫైటర్ గా పోరాడిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని, ఆ మహనీయుల సేవలు స్ఫూర్తిదాయకమని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిన్న పెల్లి కొమురయ్య, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ లు అన్నారు. గురువారం అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కాజీపేట చౌరస్తాలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాజీపేట నుండి డిజిల్ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేసి రిటైర్డ్ అయిన 50 మంది ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ దళిత జాతికి రత్నా లాంటివారని, ఈ భూ ధరిత్రి ఉన్నంత కాలం వారి చరిత్ర, సేవలు కలకాలం నిలిచి ఉంటాయని అన్నారు. వారు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే.. ఈనాడు మనమందరం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని, బడుగు బలహీన వర్గాల పట్ల, దళితుల పట్ల వారికి ఉన్న అంకిత భావం మరి ఎవరికి లేదన్నారు. వారి ఆశయ సాధన కోసం, వారి అడుగుజా డల్లో నడిచి, బావి తరాలకు స్ఫూర్తిగా నిలబడదామన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నేత జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ ...షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## చెట్టును ఢీ కొట్టిన కారు



**అక్షర వేదం/మంథని ఏప్రిల్ 17:** పెద్దపల్లి జిల్లా మంథని మండ లం చిన్న ఓదాల గ్రామానికి చెందిన మోతుకు వరుణ్ కారుతో బయలుదేరి మంథని కి వస్తుండగా రచ్చ పల్లి స్మశాన వాటిక వద్ద చెట్టును ఢీకొట్టిన సంఘటనలో కారు పూర్తిగా ధ్వంసం అయింది.బాధితునికి తీవ్ర గాయాలతో పాటు,ఒక కాలు విరిగినట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## రన్ ఫర్ జీసస్ కార్యక్రమం



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 17:** మంథని పట్టణంలో శనివారం రోజున ఎంసిపిఎఫ్ కమిటీ నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో క్రైస్తవ పాస్టర్లు,క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమం మంథని బ్రిడ్జి ఇండియన్ ఆయిల్ బంక్ నుండి ప్రారంభమై,అంబేద్కర్ చౌక్ మీదుగా బస్ డిపో వరకు కొనసాగుతుందని ఎంసిపిఎఫ్ ప్రెసిడెంట్ ఐతు డేవిడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు..

## వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు



**అక్షర వేదం/గీసుకొండ:** పరకాల మండలానికి చెందిన నాగన బోయిన వినోద ఓదెలు యాదవ్ కుమారుడు మహేష్ వివాహం కావ్యతో అంగరంగ వైభవంగా జరిగింది. చంద్రయ్య పల్లె లో నిర్వహించిన రిసెప్షన్‌కు పలువురు ప్రముఖులు హాజర య్యారు. వధూవరులను ఆశీర్వదించడానికి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, అధికార ప్రతినిధి చాట కొమురి రెడ్డి, గీసుకొండ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఉగ్గే సాంబయ్య, మాజీ సర్పంచ్ రవీందర్, మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్రప్రసాద్ హాజరయ్యారు. అలాగే మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కూసం రమేష్, కొమ్ము శ్రీకాంత్, దాసి గోదసి, గ్రామ అధ్యక్షులు నాగారం రవీందర్, మందాటి మాధవ్,నాగారంశివలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## "పోషణ పక్షం" చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం...

**అక్షర వేదం/తాండూర్:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల : మాదారం: ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింతలు తప్పకుండా అంగన్వాడి అందించే పోషకాహారాన్ని తినాలి అని తాండూరు మండల తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, తెలియజేశారు. అంగన్వాడీ సెంటర్ 3 లో "పోషణ పక్షం"కి సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించరూ. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తగు సూచనలు తెలియజేశారు. అంగన్వాడీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తినాలని తెలియజేశారు. మన దేశంలో పోషకాహార లోపం వల్ల రక్తహీనతతో అదే విధంగా అధికంగా శిశు మరణాల రేటు జరుగుతున్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల ఎంపీడీవో శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాదారం ఎస్సై సౌజన్య, పేరం శ్రీనివాస్, కాపర్తి సుభాష్, సూరం దామోదర్ రెడ్డి, సింగరేణి అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్, రమాదేవి అంగన్వాడీ టీచర్లు, కృష్ణ పెల్లి మీనా అనసూయ యాదలక్ష్మి ధనలక్ష్మి విజయలక్ష్మి తిరుమలేశ్వరి లక్ష్మి నాగమణి, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, స్థానికప్రజలు పాల్గొన్నారు



## ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీపై పోలీస్ కళాబృందంచే అవగాహన..



**అక్షర వేదం/రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కమిషనరేట్ పోలీస్ కళాబృందం చే ట్రాఫిక్ రూల్స్ పై పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి బస్టాండ్ వద్ద రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగు అనర్థాలు, సీటు బెల్టు ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం తదితర అంశాలపై చక్కటి సన్నివేశం, పాటల రూపంలో వివరించారు.ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్సై రవికాంత్ లు మాట్లాడుతూ... సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, హెల్మెట్ అవశ్యకతను తెలియజేశారు. బస్‌లలో ప్రయాణం చేసేటపుడు కిటికీల నుంచి చేతులు బయట పెట్టరాదని, లైసెన్సు లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. సిగ్నల్స్‌ను చూసి రోడ్డు దాటాలని, వాహనం నడిపేటపుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడ వద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. కళాబృందం ప్రదర్శించిన సన్నివేశాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 17:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గురువారం రోజున మంథని మండలం ఎక్లాస్ పూర్,గంగాపురి లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. సన్న,చిన్నకారు రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇందులో భాగంగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ,రైతుభరోసా,సన్న వడ్లకు రూ.500బోనస్ అందిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు..

## అగ్నిమాపక వారోత్సవాలు



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 17:** మంథని పట్టణంలోని మాత శిశు ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రి,రేనే ఆసుపత్రి లో సిబ్బందికి,పేసెంట్స్ కి మంథని అగ్నిమాపక అధికారి శివశంకర వరప్రసాద్ అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆసుపత్రుల్లో అగ్ని మాపక నివారణ కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నివారణ చర్యలపై తగు సూచనలు ఇచ్చారు. మంటలు ఎగిసిపాడుతున్న సమయంలో ఏలా అదుపుచేయాలో,ప్రమాదాల బారిన పడకుండా తమను ఏలా రక్షించుకోవాలో అనే అంశాలపై పలు సలహాలు చేసారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్ని మాపక కార్యాలయానికి 87126 99204 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మేన్ దేవేందర్,ఫైర్ మన్ నరేందర్,ప్రశాంత్,ఆపరేటర్ రమేష్, నాగరాజు పాల్గొన్నారు..



## "స్టాప్ బెట్టింగ్ సేవ్ లైఫ్" 2కె రన్ పోస్టర్ ఆవిష్కరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి

● యువత చెడు వైపు నడువద్దు: గుర్రం వాసు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు

**అక్షర వేదం/కరీంనగర్:** యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు మరియు ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సే నో టూ బెట్టింగ్ సేవ్ లైఫ్ అనే నినాదం తో నిర్వహించనున్న 2కె రన్ పోస్టర్ ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మిగతా నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ..2కె రన్ లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ మధ్య కాలంలో చాలా మంది యువకులు ఆన్ లైన్ బెట్టింగ్ కి బలై ప్రాణాలు పోగొట్టుకోవడం తీవ్రమైన బాధ గురి చేసిందన్నారు.మన సమాజంలో బెట్టింగ్ అనేది ఒక ప్రమాదకరమైన వ్యసనంగా మారింది. ఇది మనిషిని ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ సంబంధాల పరంగా నాశనం చేస్తుంది. చిన్న సరదాగా మొదలైన పందెం చివరికి తీవ్రమైన వ్యసనంగా మారి, జీవితాన్ని చీల్చేస్తుంది. బెట్టింగ్ వల్ల వస్తున్న దుష్పరిణామాలు ఎన్నో. నష్టపోయిన డబ్బును తిరిగి సంపాదించాలనే ఆశతో వ్యక్తి మరింత లోతుగా పందెంలో చిక్కుకుంటాడు. ఇలాగే కొన్ని కుటుంబాలు విడిపోవడం, ఆత్మహత్యలకు దారితీసే ఘటనలు కూడా జరుగుతున్నాయి. బెట్టింగ్ అనేది శాశ్వతమైన విజయాన్ని ఇవ్వదు. ఇది తాత్కాలికమైన మోహం మాత్రమే. యువత తమ విలువైన సమయాన్ని, శక్తిని ఇలా నాశనం చేయకుండా, చదువులో, కెరీర్‌లో, సృజనాత్మకతలో వినియోగించాలి అని అన్నారు. ప్రభుత్వం బెట్టింగ్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. ప్రజలు కూడా అవగాహన పెంచుకొని, బెట్టింగ్ వ్యసనానికి దూరంగా ఉండాలి. "పందెం ఒక వ్యసనం, దానిని వద్దనండి" అనే సందేశాన్ని అందరం వ్యాపింపజేయాలి అని కోరారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బెట్టింగ్ మహమ్మారి మీద సిట్ వేయడం గొప్ప విషయమన్నారు. యువత ఉద్యోగాలకు ప్రిపేర్ కావాలని యువ వికాసం లాంటి ప్రభుత్వ పతకాలను సరిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బెట్టింగ్, డ్రగ్స్ లాంటి మహమ్మారి ల మీద చేపడుతున్న కఠిన నిర్ణయాల స్ఫూర్తితో యువతని చెడు నుండి పక్కకు మరల్చేందుకు వాటి వల్ల జరిగే నష్టాల మీద అవగాహన కల్పించడం కోసం 2కె రన్ అనే సామాజిక కార్యక్రమం చేపడుతున్న కరీంనగర్ యువజన కాంగ్రెస్ ప్రతినిధులను అభినందించారు. అలగే జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు మాట్లాడుతూ మొదటి బహుమతి గా 10000 రూపాయలు నగతు, రెండవ బహుమతి గా 5000, మూడవ బహుమతి గా 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసిన ప్రతి ఒక్కరికి మెడల్ తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కిమ్ ఫహద్, ప్రధాన కార్యదర్శి అజీమ్, మనకొండూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తోర్తి అరవింద్, నాయకులు కేశవ్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 68 గ్రాములు గంజాయి స్వాధీనం చేసిన ఎస్సై జి. వంశీకృష్ణ

**అక్షర వేదం/గంగాధర, ఏప్రిల్ 17:** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలో గట్టుభూత్కూర్ శివారు లో ఉన్న రైస్ మిల్లో పనిచే స్తున్న ముకేష్ అనే బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి గంజాయి కలిగి ఉన్నాడని సమాచారం తెలుసుకున్న గంగాధర ఎస్సై గారు నిందితుని అరెస్ట్ చేసి అతని దగ్గర నుండి 68 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు మరియు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి.వంశీ కృష్ణ తెలిపారు.

# 'కోర్ట్' మరో రికార్డ్ !

నటుడు నాని సమర్పణలో, 'వాల్ పోస్టర్' సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన 'కోర్ట్' చిత్రానికి రామ్ జగదీష్ తొలిసారిగా దర్శకత్వం వహించారు. సుమారు 10 కోట్ల పరిమిత బడ్జెట్‌తో, పెద్ద స్టార్ క్యాస్టింగ్ లేకుండా తెరకెక్కినప్పటికీ, 'కోర్ట్' సినిమా తన బలమైన కథనం, వాస్తవిక చిత్రీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా న్యాయ వ్యవస్థను చూపించిన తీరు, నటీనటుల ప్రతిభ సినిమా విజయానికి కీలకమయ్యాయి.

ప్రారంభం నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోయిన ఈ చిత్రం, తొలి రోజే 8 కోట్లు వసూలు చేసి సత్తా చాటింది. మొదటి వారాంతం ముగిసేసరికి 23 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద పట్టు నిలుపుకుంది. ఇక రెండో వారం ముగిసే సమయానికి, ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వసూళ్లు 50 కోట్ల మార్కును దాటడం విశేషం. తెలుగులో ఒక కోర్ట్ రూమ్ డ్రామా ఈ స్థాయి వసూళ్లు సాధించడం అరుదని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

అలాంటి ఈ సినిమా ఈ నెల 11వ తేదీ నుంచి 'నెట్ ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్ల నుంచి మాత్రమే కాదు, ఓటీటీ వైపు నుంచి కూడా ఈ సినిమాకి అనూహ్యమైన రెస్పాన్స్ లభిస్తోంది. నాన్ ఇంగ్లిష్ చిత్రాల విభాగంలో .. గ్లోబల్ గా 5వ స్థానంలో ఈ సినిమా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాకి ఈ స్థాయి రెస్పాన్స్ వస్తుండటం విశేషమంటూ మేకర్స్ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.




# ఘనంగా నటి అభినయ వివాహం



బహుభాషా నటి అభినయ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆమె తన చిరకాల ప్రియుడు, హైదరాబాద్‌కు చెందిన వేగేశ్న కార్తీక్(సన్నీ వర్మ)తో ఏడడుగులు వేశారు. జూబ్లీహిల్స్‌లోని జెఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అభినయ, కార్తీక్ చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు. ఆ స్నేహం ప్రేమగా మారింది. గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్న వీరు పెద్దల అంగీకారంతో పెళ్లి బంధంలోకి అడుగు పెట్టారు. అభినయ 2008లో రవితేజ హీరోగా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'నేనింతే' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తున్నారు. ఆమె నటించిన 'ముక్తి అమ్మన్' అనే సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.అభినయ గతంలో తమిళ స్టార్ హీరో విశాల్‌తో కలిసి 'మార్క్ ఆంటోనీ' అనే సినిమాలో నటించారు. ఆ క్రమంలో ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, రహస్యంగా నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ పుకార్లపై విశాల్‌తో పాటు అభినయ కూడా స్పందించారు. అప్పుడే తన లాంగ్ టర్మ్ రిలేషన్, ప్రియుడి గురించి మీడియాకు అభినయ వివరించడంతో పాటు కార్తీక్ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి పుకార్లకు చెక్ పెట్టారు. ఈ క్రమంలో మార్చి 9న అభినయ, కార్తీక్ నిశ్చితార్థం జరిగింది. నిన్న వివాహ బంధంతో ఇద్దరూ ఒకటయ్యారు. ఈ నెల 20న రిసెప్షన్ నిర్వహించనున్నారు.



# అందుకే లైమ్ లైట్ లో ఉండలేకపోయా!

%బెంగుళూరు డేస్ మూవీతో ఒక్కసారిగా సౌత్ లో సెన్సేషన్ అయిన నజ్రియా నాజిమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా రాజా రాణి సినిమాతో తెలుగు ఆడియన్స్ కు కూడా మరింత దగ్గరైంది. రాజా రాణి సినిమాతో నజ్రియాకు వచ్చిన ఫేమ్, పాపులారిటీ అంతా ఇంతా కాదు. ఆ సినిమా వల్ల నజ్రియాకు ఎన్నో ఆఫర్లు వచ్చాయి.

సూక్ష్మదర్శిని అనే ఓటీటీ ఫిల్మ్ లో ఆఖరిగా కనిపించిన ఈ మలయాళ నటి గత కొన్ని నెలలుగా అసలు సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. నజ్రియా గతేడాది డిసెంబర్ లో ఆఖరిగా సోషల్ మీడియాలో కనిపించింది. అప్పట్నుంచి ఆమె లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎవరికీ అందుబాటులో లేదు. తాజాగా ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ నజ్రియా సోషల్ మీడియాలో ఓ లెటర్ ను పోస్ట్ చేసింది.తాను లైఫ్ లో కొన్ని స్ట్రగుల్స్ పడుతున్నానని, పర్సనల్ ఛాలెంజెస్ వల్ల లైమ్ లైట్ లో ఉండలేకపోయానని చెప్పిన నజ్రియా తన 30వ బర్త్ డే, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్, సూక్ష్మదర్శిని సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొనలేకపోయినందుకు క్షమాపణలు కోరింది. ఈ టైమ్ లో తనకు ఎంతో మంది కాల్స్ చేసినా రెస్పాండ్ అవలేదని, తన పరిస్థితి బాలేనందునే తాను ఎవరికీ రెస్పాండ్ కాలేకపోయినట్టు నజ్రియా రాసుకొచ్చింది.

దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా నజ్రియా మానసిక పరిస్థితి బాలేదని కొందరంటుంటే, ఆమెకు అబార్షన్ అయిందని, దాని వల్ల నజ్రియా మానసికంగా చాలా కుంగిపోయి బయటకు రావడం లేదని మరికొందరు పోస్ట్ చేస్తున్నారు. అయితే వీటిలో దేని గురించీ నజ్రియా చెప్పలేదు. నజ్రియా లో ప్రొఫైల్ మెయిన్ టెయిన్ చేయడానికి గల పూర్తి కారణాన్ని వెల్లడించింది లేదు. కేవలం ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పడానికి మాత్రమే ఆ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ చూసిన ఆమె ఫ్యాన్స్ నజ్రియా త్వరగా కోలుకుని మళ్లీ నార్మల్ అవాలని కోరుకుంటున్నారు.




# అంతర్జాతీయంగా మరో ఘనత సాధించిన 'బాహుబలి-1'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, దర్శకదిగ్గజం రాజమౌళి కాంబినేషన్లో వచ్చిన 'బాహుబలి' చిత్రాలు భారతీయ సినీ పరిశ్రమ ఘనతను తార స్థాయికి తీసుకెళ్లాయి. ముఖ్యంగా టాలీవుడ్ సత్తాను ఈ సినిమాలు విశ్వవ్యాప్తం చేశాయి. తాజాగా 'బాహుబలి-1' సినిమా అంతర్జాతీయంగా మరో ఘనతను సాధించింది. 'బాహుబలి-1' సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసి ప్రభంజనం సృష్టించింది. తాజాగా నెట్ ఫ్లిక్స్ వేదికగా ఇప్పుడు స్పానిష్ భాషలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. స్పానిష్ భాషలో ఇంగ్లిష్ సబ్ టైటిల్స్ తో ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాను అంతర్జాతీయ మాధ్యమాల్లో మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలని నెట్ ఫ్లిక్స్ భావిస్తోంది.ఈ చిత్రంలో అనుష్క, తమన్నా, రానా, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్, కిచ్చా సుదీప్ తదితరులు ప్రధాన ప్రాత్రలు పోషించారు. ఎం.ఎం కీరవాణి సంగీతం అందించారు. ఆర్కా మీడియా వర్క్ ఈ చిత్రాన్ని నిర్మించింది. 2015 జులై 10 ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రూ. 180 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం... అఖండ విజయాన్ని సాధించి రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసింది.



# పూరి సినిమాలో రాధికా ఆప్టే

విలక్షణ పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సౌత్ లో కూడా ఆమె కొన్ని సినిమాలు చేసింది. ఆ తర్వాత అదే సౌత్ నటుడిపై ఆమె కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు కూడా చేసింది. అలా సౌత్ సినిమాలకు ఆమె దూరమైంది. తమిళ్‌లో ఆమె ధోని, కబాలి లాంటి సినిమాల్లో నటించింది. ఇక తెలుగులో లయన్, లెజెండ్ సినిమాల్లో కనిపించింది. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమైంది. ఈమధ్య బిడ్డకు జన్మనిచ్చిన రాధికా ఆప్టే, మళ్లీ సినిమాల్లోకి రావాలనుకుంటోంది. తన సినిమాలో ఓ పాత్ర కోసం రాధిక ఆప్టేను సంప్రదించాడట దర్శకుడు పూరి జగన్నాధ్. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా రాబోతోంది. ఇప్పటికే సీనియర్ నటి టబును ఓ కీలక పాత్ర కోసం తీసుకున్నారు. ఇప్పుడు సేతుపతికి జోడీగా రాధికా ఆప్టేని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమా జూన్ లో సెట్స్ పైకి వస్తుంది. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోంది. పూరి, విజయ్ సేతుపతి, రాధికా ఆప్టే కాంబినేషన్ అంటే చూడ్డానికి ఆసక్తికరంగా ఉంటుంది.




# థియేటర్స్‌లో ఎంజాయ్ చేసే చిత్రం'చౌర్య పాఠం'

బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్–, కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ టాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ –2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. చౌర్య పాఠం సినిమా ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. బుధవారం మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ "అంతా కొత్తవారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే.అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి. మౌత్ పబ్లిసిటీ పై నమ్మకంతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. చౌర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి ట్రిక్కులు కాదు.ఒక అవసరం కోసం ఒక దొంగతనం చేయాల్సి వస్తుంది. అది చేస్తున్న సమయంలో ఒక పాఠం నేర్చుకుంటాడు. ఒక టన్నల్ తవ్వి దాని గుండా వెళ్లే క్రమంలో జరిగే కథ ఇది"అని అన్నారు. హీరో ఇంద్రా రామ్ మాట్లాడుతూ "ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కంటెంట్ చాలా బాగుంది"అని తెలిపారు. డైరెక్టర్ నిఖిల్ మాట్లాడుతూ "ఈ సినిమా కోసం ఇంద్ర చాలా కష్టపడ్డాడు. థియేటర్స్‌లో సినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ, రోల్ రీడా, క్రిష్ పాల్గొన్నారు.

# 'సారంగపాణి జాతకం'ట్రైలర్ టాక్ : ఇదేమి హస్త ప్రయోగం కాదు..

ఈ వేసవి కాలంలో కుటుంబం మొత్తం కలిసి చూడదగ్గ సరికొత్త కామెడీ ఎంటర్టైనర్‌ను వెతుకుతున్న ప్రేక్షకులకోసం 'సారంగపాణి జాతకం' అనే కామెడీ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రియదర్శి హీరోగా, మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్ రీసెంట్ గా విడుదలయ్యింది. ఇక ఈ సినిమా పలు ఫన్నీ సీన్స్ తో ఫుల్ లెంగ్త్ ఫన్నీ ఎంటర్టైనర్ అని ఒక క్లారిటీ ఇచ్చేసింది. ట్రైలర్ లో ముఖ్యంగా ప్రియదర్శి, వెన్నెల కిశోర్ మధ్య జరిగే సంభాషణలు కథకు బలంగా నిలుస్తున్నాయి. జాతకం, చేతిరేఖల విశ్లేషణ నుండి హత్యలపై కామెడీ సీన్స్ వరకు ఈ రెండు పాత్రధారులు తమ స్టైల్‌లో వినోదాన్ని అందిస్తున్నారు. రోపా కొడువయూర్ హీరోయిన్‌గా ఆకర్షణీయమైన పాత్రలో కనిపించారు. కామెడీ టైమింగ్‌లో ఎప్పుడూ మెప్పించే వైవా హర్ష కూడా తన కామెడీ పంచ్‌లతో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు.




రెండోసారి బ్లాక్‌బస్టర్ ప్రియదర్శి పాత్ర ఓ చేతిరేఖలు నమ్మే వ్యక్తిగా కనిపించనుంది. అతడి నమ్మకాలు, ఆస్ట్రాలజీపై విశ్వాసాలు కథను భిన్న కోణంలో తీసుకెళ్తాయి. కామెడీ నేపథ్యంలో మర్డర్ మిస్టరీని కూడా మిక్స్ చేసి రూపొందించిన రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా ఉన్నట్లు తెలుస్తోంది. హీరో జాతకం నుంచి జీవితాన్నే మార్చుకోవాలని చూసే కోసం రకరకాల పరిస్థితులకు దారి తీస్తున్నట్లు అర్థమవుతుంది. ట్రైలర్ చివర్లో హర్ష చెప్పే డైలాగ్ "ఇలాంటి వాళ్లను పెంచి పెద్దచేశావా?" అన్న తీరు ప్రేక్షకులను నవ్వించకుండా ఉండదు. అలాగే అన్ని నువ్వే చేసుకోవడానికి ఇదేమి హస్త ప్రయోగం కాదు.. హత్య ప్రయత్నం అంటూ వెన్నల కిషోర్ చెప్పిన విధానం కూడా మరింత హైలెట్ అయ్యింది. ఈ డైలాగ్‌తో ట్రైలర్ ముగియడం సినిమాపై క్యూరియాసిటీ పెంచేలా ఉంది. ఇది ఓ క్లాస్, మాస్ అందరికీ నచ్చే కామెడీ అని చెప్పవచ్చు.